www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 23 ఏప్రిల్ 2023
5
ఏలూరు

39 కరోనా కేసులు నమోదు

ఏలూరు టౌన్: జిల్లాలో కరోనా కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. శనివారం ఒక్కరోజే జిల్లావ్యాప్తంగా 39 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఆగిరిపల్లి రూరల్ పరిధిలోని ఈదరలో ఒక కేసు, చింతలపూడి రూరల్ పరిధిలో ఒక కేసు, ఏలూరు మండలం గుడివాకలంకలో ఒక కేసు, ఏలూరు నగరంలోని ఎంఆర్‌సి కాలనీలో ఒక కేసు, జంగారెడ్డిగూడెం మండలం వేగవరంలో ఒకటి, తడువాయిలో నాలుగు, లక్కవరంలో మూడు, టెక్కినవారిగూడెంలో ఒక పాజిటివ్ కేసు నమోదైంది. మండవల్లి మండలంలోని భైరవపట్నంలో ఒకటి, ముదినేపల్లి మండలం గురజలో రెండు, ముసునూరు మండలం బలివే ఒక కేసు, ముసునూరులో రెండు, నిడమర్రు మండలం డి.గోపవరంలో ఒకటి, నిడమర్రులో ఒకటి, నూజివీడు మండలంలోని నెప్రూపేటలో ఒకటి, పెదపాడు మండలం వట్లూరు రెండు, పెదపాడులో తొమ్మిది, వసంతవాడలో ఒకటి, పెదవేగి మండలం దుగ్గిరాలలో మూడు, కొవ్వగుంటలో ఒకటి, టి.నరసాపురం మండలం తెడ్లంలో ఒకటి చొప్పున పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. పశ్చిమగోదావరి జిల్లా గణపవరం మండలం పిప్పరలో మూడు, పెంటపాడు మండలం కాగుపాడులో ఒక కేసు చొప్పున నమోదయ్యాయి.

ధాన్యం.. దైన్యం..!

రైతుల పరిస్థితి దారుణం

లారీల ఏర్పాటులో అధికారులు విఫలం

రూ.20 వేలు ఖర్చుచేసి సొంతంగా రైతులే లారీల ఏర్పాటు

ధాన్యం చితుకు పేరుతో ధరలో కోతకు సిద్ధమైన మిల్లర్లు

బస్తాకు రూ.1450 ఇస్తాం.. అన్ని ఖర్చులూ మావేనంటూ వ్యాపారుల వల

లారీలు, జట్టు కష్టాలు పడలేక అయిన కాడికి అమ్ముకుంటున్న రైతులు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునేందుకు వరిరైతు పడుతున్న కష్టాలు వర్ణనాతీతం. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో ఈ పరిస్థితి ఉన్నా ఏలూరు జిల్లాలో పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. ఖరీఫ్‌లో ధాన్యం అమ్ముకునేందుకు అష్టకష్టాలు పడ్డ రైతులు రబీలోనూ అవే సమస్యలతో సతమతమవుతున్నారు. పౌర సరఫరాల శాఖ అధికారుల వైఫల్యం ధాన్యం కొనుగోలులో స్పష్టంగా కన్పిస్తోంది. ముందస్తు ప్రణాళికలు లేకుండా రైతులను ముప్పుతిప్పలు పెడుతున్నారు. ఖరీఫ్ ధాన్యం తరలింపులో లారీల సమస్యతో రైతులు ఏవిధంగా బాధపడ్డారో ఇప్పుడూ అదే పరిస్థితి నెలకొంది. ఏలూరు జిల్లాలో 79,448 ఎకరాల్లో రైతులు వరిసాగు చేశారు. 3.90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. దిగుబడిలో 60 శాతం వరకూ కొనుగోలు చేయనున్నట్లు చెప్పారు. ప్రస్తుతం రబీలో ధాన్యం కొనుగోలుపై రైతులు పడుతున్న ఇబ్బందులు చూస్తే అధికారుల ప్రణాళికలు ఏమిటో ఏ ఒక్కరికీ అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఈ నెల 16న ధాన్యం కొనుగోళ్లు ప్రారంభిస్తే 21వ తేదీ వరకూ దాదాపు ఆరు రోజుల వరకూ రైతులు అడిగిన వంద సంచుల సమస్య పరిష్కారం కాలేదు. సంచుల సమస్య పరిష్కారమైందని ఊపిరి పీల్చుకునే లోపే లారీల సమస్య రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఉంగుటూరు మండలంలోని బొమ్మిడి గ్రామంలో దాళ్వా మాసూళ్ళ దాదాపు పూర్తయ్యాయి. సంచులు ఇచ్చేరే తప్ప లారీలు మాత్రం పంపడం లేదు. దీంతో విసిగిపోయిన రైతులు సొంతంగా లారీలు ఏర్పాటు చేసుకుని ధాన్యం మిల్లులకు తరలించుకునే పరిస్థితి వచ్చింది. కిరాయి, జట్టు కింద దాదాపు రూ.20 వేలు ఖర్చవుతుందని రైతులు గగ్గోలు పెడుతున్నారు. ధాన్యం పట్టేందుకు జట్టు దొరకక రైతుల పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. ఖరీఫ్‌లో రైతులు పడ్డ ఏఒక్క సమస్యా పరిష్కరించకుండా అంతా బాగానే చేశామంటూ అధికారులు ఏవిధంగా చెబుతున్నారో అర్థం కావడం లేదు. లారీ యజమానులకు ఖరీఫ్‌లో ధాన్యం తరలించాల్సిన సొమ్ము ఇవ్వని కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని తెలుస్తోంది. రైతులు సొమ్ము చెల్లిస్తే లారీలు పెడుతున్న యజమానులు, అధికారులు చెబితే పెట్టకపోవడానికి కారణం ఇదేనని తెలుస్తోంది. అంతేకాకుండా మిల్లు వద్దకు వెళ్లిన రైతులకు ధాన్యం చితుకు అవుతుందంటూ మిల్లర్లు ఫోన్లు చేసి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఘటనలు కలవరం సృష్టిస్తున్నాయి. నిబంధనల ప్రకారం 35 శాతం వరకూ చితుకు (ముక్క) ఉండొచ్చని నిబంధనలు చెబుతున్నాయి. మిల్లర్లు మాత్రం అంతకంటే ఎక్కువగా ఉందని రైతులను బెదిరించి ధరలో కోత కోస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సమస్య ఇంకా పూర్తిస్థాయిలో బయటకు రావాల్సి ఉంది. ధాన్యం అమ్ముకునేందుకు రైతులు పడుతున్న కష్టాలు రోజురోజుకు పెరుగుతున్నాయే తప్ప తగ్గని పరిస్థితి నెలకొంది.

రైతులకు కమీషన్ వ్యాపారుల వల

ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో విఫలమవడంతో ఇదే అదునుగా రైతులను తమవైపు తిప్పుకునేందుకు కమీషన్ వ్యాపారులు వల పన్నుతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం 75 కిలోల బస్తాకు రూ.1530 రైతుకు అందించాల్సి ఉంది. కొనుగోలు కేంద్రాల్లో అమ్మితే ఈ ధర రైతులకు వస్తోంది. అయితే లారీలు, జట్టు సమస్యతో జనం విసిగిపోతుండటంతో వ్యాపారులు కొత్త ఎత్తులతో ముందుకు సాగుతున్నారు. '75 కిలోల బస్తాకు రూ.1450 ధర ఇస్తాం. లారీ, జట్టు అన్నీ మేమే చూసుకుంటాం' అంటూ రైతులను తమవైపు తిప్పుకుంటున్నారు. అధికారులు పెడుతున్న బాధలను భరించలేక రైతులు వ్యాపారులను ఆశ్రయించాల్సిన దుస్థితి చోటుచేసుకుంటుంది. రైతులు బస్తాకు రూ.80 చొప్పున ఎకరాకు 50 బస్తాల దిగుబడి లెక్కించినా రూ.నాలుగు వేల వరకూ నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పదెకరాలు సాగు చేసిన రైతు రూ.40 వేలు నష్టం చవిచూడాల్సిన దుస్థితి నెలకొంది. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు సక్రమంగా చేస్తే రైతులన్నీ ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉండేది కాదు. ప్రతియేటా ధాన్యం కొనుగోలులో ఈ కష్టాలు పడలేమంటూ అన్నదాత మౌనంగా రోదిస్తున్న పరిస్థితి ఏర్పడింది. ఖరీఫ్‌లో ఏర్పడిన లారీల సమస్యను రబీలో కూడా ఎందుకు పరిష్కరించలేకపోయారో రైతులకు అర్థంకాక తలలు పట్టుకుంటున్నారు.

దళితులను బెదిరించి, భయపెట్టడం సరికాదు

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు

దోసపాడు పేదలకు న్యాయం చేయండి

ఏలూరు: పేదలను తప్పుదోవ పట్టిస్తున్న దెందులూరు తహశీల్దారుపై చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు విమర్శించారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక అన్నే భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దోసపాడులో 144, 145 సెక్షన్ పెట్టి పేదలను, దళితులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. జాయింట్ కలెక్టర్ కోర్టులో ఉన్న 72 ఎకరాలు మినహాయించి మిగిలిన అసైన్డ్, సీలింగ్ 150 ఎకరాల భూమిని పేదలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పట్టాదారుల పేర్లు, వారి వారసుల పేర్లు ఇచ్చిన భూములు ఇవ్వలేదని, మళ్లీ ఇవ్వాలని దెందులూరు తహశీల్దార్ మాట మార్చడం సిగ్గుచేటన్నారు. తహశీల్దార్, ఎస్ఐ, సిఐ పేదల పక్షాన ఉంటారో.. భూస్వాముల పక్షాన ఉంటారో తేల్చుకోవాలని కోరారు. చట్టాలను అమలు చేసే అధికారులనే దెందులూరు మండలానికి కేటాయించాలని జిల్లా ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. అసైన్డ్ యాక్ట్ ప్రకారం వ్యవసాయ భూముల్లో చెపలు, రొయ్యలు చెరువులు తవ్వ కూడదని ఉన్నప్పటికీ అసైన్డ్ సెక్షన్ 24 ప్రకారం చట్ట విరుద్ధంగా వ్యవహరించిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. దోసపాడులో మాటిమాటికి ఎందుకు 144, 145 సెక్షన్లు విధించి భయభ్రాంతులకు గురిచేస్తున్నా రన్నారు. సెక్షన్ 145 ప్రకారం భూముల్లో ఉన్న పంటను నేటికీ ఎందుకు స్వాధీనం చేసుకోలేదని, సెక్షన్ 20ని ఎందుకు అమలు చేయడం లేదన్నారు. ఈ సెక్షన్ ప్రకారం ఎలాంటి అనుమతులూ లేకుండా చెపలు, రొయ్యల చెరువులు తవ్వ కూడదని, కానీ తవ్విన వారిపై చట్ట ప్రకారం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. స్థానిక భూస్వాములు ఉషా బాలకృష్ణారావు, గుడిపాటి సురేష్ అడుగులకు మడుగులు ఒత్తుతూ అన్యాయం చేస్తు న్నారని మండిపడ్డారు. స్థానిక భూస్వాముల మాటలు విని పేదల పట్ల వివక్ష చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఐ ఆటో రవాణా కార్మికుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ ఫోన్ చేసి బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ మాట్లాడుతూ దోస పాడులో 144, 145 సెక్షన్ పెట్టి పోలీసు బలగాలు పెట్టడం వల్ల ఏంటి ప్రయోజనమని ప్రశ్నించారు. చేపల చెరువుల వద్ద ఉన్న భూస్వాముల ఏజెంట్లను, బినామీలను వెంటనే అక్కడి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సిహెచ్.భూషణం, జి.తేరేజమ్మ, సిహెచ్.ఏసుమణి, సిహెచ్.దేవకృప, లలిత పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో నిబంధనలు సవరణ

ఉంగుటూరు: ప్రస్తుత రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల నుండి ప్రభుత్వం నేరుగా ధాన్యం కొనుగోలులో రైతుల విజ్ఞప్తి మేరకు కొన్ని నిబంధనలు సవరించామని ఏలూరు ఆర్‌డిఒ కె.పెంచలకిషోర్ తెలిపారు. నారాయణపురం, చేబ్రోలు గ్రామాల్లో రైతులు మాసూళ్ల చేసి ధాన్యం ఎగుమతి చేస్తున్న కల్లాలకు వెళ్లి శనివారం స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎకరాకు ఒక్కంటికి 92 నుండి వంద సంచులకు పెంచి కొనుగోలుకు అనుమతించిందని, ఇప్పటి వరకూ ఎగుమతి చేసిన రైతులు మిగిలిన ఎనిమిది సంచులు మళ్లీ అమ్ముకునే అవకాశం ఉందని, రైతులు ఉపయోగించుకోవాలని తెలిపారు. అనంతరం ఉంగుటూరు ఆర్‌బికె పరిశీలించారు తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రమణారావు, వ్యవసాయ అధికారి వెంకటేశ్వరరావు, డిసిఎంఎస్ మార్కెటింగ్ ఇన్‌ఛార్జి సంతోష్, కోపరేటివ్ సొసైటీలతో సమీక్షించారు. రైతులకు ఇబ్బంది కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

విప్లవ సారధి లెనిన్

ప్రజాశక్తి - ఏలూరు

సమసమాజ నిర్మాణానికి మార్క్స్, ఎంగెల్స్ సిద్ధాంతాలు పునాది వేస్తే ఆ అత్యున్నత మేధో సిద్ధాంతాన్ని ఆచరణ సాధ్యం చేసిన విప్లవ సారధి లెనిన్ అని సిపిఎం ఏలూరు జిల్లా కమిటీ సభ్యులు గుడిపాటి నరసింహారావు కొనియాడారు. స్థానిక పవరుపేటలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో లెనిన్ 153వ జయంతిని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.కిషోర్ అధ్యక్షతన జరిగింది. మొదట లెనిన్ చిత్రపటానికి నరసింహారావు పూలమాల వేశారు. మిగిలిన సభ్యులు పూలు ఉంచి ఘన అర్పించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ దోపిడీ, పీడనల నుండి మానవ జాతిని విముక్తి చేసేందుకుకు ఈ భూమండలంపై ఆవిష్కరించబడిన గొప్ప శాస్త్రీయ సిద్ధాంతం మార్క్సిజమని పేర్కొన్నారు. అన్ని సంపదలకు మూలం శ్రమ అని, చరిత్ర పురోగతికి పరస్పర విరుద్ధ శక్తుల ఘర్షణే కారణమని, చరిత్రను నిర్మించేది ప్రజలేనని, సమసమాజ నిర్మాణానికి మార్క్స్, ఎంగెల్స్ లు సిద్ధాంతం పునాది వేస్తే దానిని ఆచరణ సాధ్యం చేసిన విప్లవ సారధి లెనిన్ అని కొనియాడారు. నిర్దిష్ట పరిస్థితులను నిర్దిష్టంగా అంచనా వేసి, సరైన ఎత్తుగడలు రూపొందించి రష్యాలో విప్లవాన్ని జయప్రదం చేసిన విప్లవయోధుడు లెనిన్ అని గుర్తు చేశారు. దేశ సంపదను, సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తూ గతంలో అధికారంలో ఉన్న, ప్రస్తుతం అధికారంలో ఉన్న పార్టీలు దేశాన్ని నాశనం చేశాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి.రామకృష్ణ, జిల్లా నాయకులు పి.ఆదిశేషు, సిపిఎం నాయకులు వి.సాయి బాబు, జగన్నాధరావు, కోటేశ్వరరావు, రామాంజనేయులు, ఇస్సాకు పాల్గొన్నారు.

ప్రతిగింజనూ కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి - ఏలూరు

ధాన్యం పండించిన రైతులకు ప్రభుత్వం సరిపడా సంచులు ఇచ్చి ప్రతి గింజనూ కొనుగోలు చేయాలని, రవాణా ఇబ్బందులు లేకుండా అవసరమైన లారీలు, ట్రాక్టర్లను ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి డిమాండ్ చేశారు. రైతులకు సరిపడా సంచులు ఇవ్వక రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై రైతులు ఆగ్రహంతో ఉన్నారన్నారు. ఖరీఫ్‌లో లారీల సమస్యతో రైతులు ఏ విధంగా బాధపడ్డారో మళ్లీ అదే సమస్య రబీలోను రైతులను వెంటాడుతున్న పరిస్థితి నెలకొందన్నారు. రబీలో ఎకరాకు 75 కిలోల బరువు గల ధాన్యం 50 నుండి 60 బస్తాలు దిగుబడి వచ్చిందన్నారు. ఈ లెక్కన రైతులకు వంద బస్తాలు అవసరం అవుతాయని, కానీ రాష్ట్ర ప్రభుత్వం 75 సంచుల్ని మాత్రమే మొదట ఇచ్చిందని, రైతులు గట్టిగా అడగడంతో బుధవారం నుండి 92 సంచులు ఇస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయాధికారులకు 60 శాతం పంటను మాత్రమే కొనుగోలు చేయాలని టార్గెట్ విధించడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ తీరుతో ఇబ్బందులు పడలేక బస్తా 1400 రూపాయలకు దళారులకు అమ్ముకుంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతులు వద్ద నుండి వారు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేయాలని, అందుకు సరిపడా సంచులు ఇవ్వాలని, ధాన్యం రవాణాలోని సమస్యలను పరిష్కరించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

'అధికారిక విద్యుత్ కోతల్లేవ్'

ప్రజాశక్తి - పోలవరం

మండలంలో అధికారిక విద్యుత్ కోతలు లేవని ట్రాన్స్‌కో ఎఇ సత్యనారాయణ స్పష్టం చేశారు. శనివారం 'విద్యుత్ లేదు విసన కర్రే దిక్కు' శీర్షికతో పత్రికలో వచ్చిన కథనానికి ఎఇ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం పోలవరంలో ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో విద్యుత్ శాఖ సిబ్బంది మండుటెండలో సైతం శ్రమించి ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చి విద్యుత్తు లైన్లు సరి చేయడానికి కృషి చేశారని, దానికి గంట సమయం మాత్రమే పట్టిందని వివరించారు. జనరల్ మెయింటినెన్స్‌లో భాగంగా విద్యుత్ కోత విధించినప్పుడు ఇన్వర్టర్లు, జనరేటర్లు ప్రత్యామ్నాయంగా వినియోగించుకోవాలని, జనరేటర్‌లో ఆయిల్ లేకపోవడం, ఇన్వర్టర్లు పనిచేయకపోవడం వల్ల నవజాత శిశు సంరక్షణ కేంద్రంలో విద్యుత్ కోత సమయంలో సమస్య ఏర్పడి ఉంటుందని వివరించారు.

చంద్రబాబు కాన్వయ్‌పై రాళ్లదాడి అన్యాయం

ప్రజాశక్తి - నూజివీడు

ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెంలో టిడిపి అధినేత చంద్రబాబు పర్యటనలో జెడ్ ప్లస్ భద్రత ఉన్నప్పటికీ చంద్రబాబు కాన్వాయ్‌పై రాళ్లదాడిని నూజివీడు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి, మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. శనివారం ఆయన నూజివీడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ చంద్రబాబు పర్యటనకు వస్తున్న ప్రజాధరణ చూసి సిఎం జగన్‌కు వెన్నులో వణుకు పుడుతుందన్నారు. బాబాయ్ హత్య కేసు డైవర్షన్ చేయడానికి ఇలాంటి చీప్ ట్రిక్స్ ప్రయోగిస్తున్నారన్నారు. స్వయంగా వైసిపి మంత్రి ఆదిములపు సురేష్ దగ్గరుండి పోలీసులను అడ్డం పెట్టుకుని దాడి చేయించడమే కాకుండా చొక్కా చించుకొని దిగజారుడు రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు. దళితులను అడ్డం పెట్టుకుని దాడులు చేయించడం దారుణమన్నారు. రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని దాడి చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదని, అంతకంతకడు వడ్డీతో సహాచెల్లిస్తామన్నారు. జగన్ రెడ్డి ఉడత ఊపులకు బయపడటానికి టిడిపి కార్యకర్తలు సిద్ధంగా లేరన్నారు.

మోడీకి మోకరిల్లుతున్న రాష్ట్ర అధికార, ప్రతిపక్షాలు

సిపిఎం, సిపిఐ రాజకీయ ప్రచారభేరి యాత్రలో నేతలు



బుట్టాయగూడెంలో మాట్లాడుతున్న వెంకట్

హాజరైన జనం, నాయకులు

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

బిజెపి ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఒక్కరూ ఖండించాలని, మోడీకి వత్తాసు పలుకుతున్న రాష్ట్రంలోని అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేనలను నిలదీయాలని సిపిఎం కేంద్రకమిటీ సభ్యులు బి.వెంకట్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డేగా ప్రభాకర్ విమర్శించారు. సిపిఎం, సిపిఐ చేపట్టిన రాజకీయ ప్రచార భేరి యాత్ర ముగింపు సందర్భంగా బుట్టాయగూడెంలో బహిరంగసభ నిర్వహించారు. ఈ సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తెల్లం రామకృష్ణ, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం దారయ్య అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా బి.వెంకట్, డేగా ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ, అమిత్ షా నాయకత్వంలో బిజెపి ఆర్‌ఎస్‌ఎస్ కలిసి ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడుతూ పరిపాలన సాగించడం దుర్మార్గమన్నారు. దేశ సంపదగా ఉన్న బ్యాంకులను, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లపరం చేస్తుందన్నారు. నిత్యావసర ధరలు రోజుకోరకంగా పెరుగుతున్నాయన్నారు. ఎన్నికల్లో ధరలు తగ్గిస్తామన్న మోడీ ఈ తొమ్మిదేళ్ల కాలంలో ఏమేర తగ్గించారో ప్రజలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. యువతకు ఉపాధి చూపలేని బిజెపి ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటు, కార్పొరేట్ వ్యక్తులకు అప్పగిస్తోందన్నారు. విభజన హామీలను అమలు చేయడం లేదని, గిరిజన యూనివర్సిటీ పునాదిరాయికే పరిమితం కావడం దారుణమన్నారు. విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజల మధ్య చీలికలను సృష్టిస్తుందని, విభజించు, పాలించు చందగా తన పరిపాలన పరిపాటిగా మారిందని విమర్శించారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపిని నిలదీయకుండా వైసిపి, టిడిపి, జనసేన చెలిమిని కొనసాగించడం ఏమిటని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టుపై ఉన్న శ్రద్ధ త్యాగం చేసిన నిర్వాసితులకు పరిహారం, పునరావాసం కల్పించడంలో లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ మోడీని గద్దె దింపాలని పిలుపునిచ్చారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.కృష్ణచైతన్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గిరిజన చట్టాల హక్కులపై ఇటీవల కాలంలో దాడులు విపరీతంగా పెరిగాయన్నారు. అటవీ హక్కు చట్టాన్ని ప్రభుత్వాలు విస్మరించాయని, పోడు భూములకు పట్టాలిచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదన్నారు. ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి ఎంఎల్ఎ వివక్ష చూపుతున్నారని విమర్శించారు. ఉపాధి హామీ చట్టాన్ని సక్రమంగా అమలు చేయకుండా నిధులు తగ్గించి రెండు పూటలా పని చేయాలని నిబంధనలు విధించడం సబబు కాదన్నారు. ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ ఐటిడిఎకు ఇంతవరకు పిఒ, ఇతర అధికారులను నియమించడంలో వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జీలుగుమిల్లి మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఎం.నాగమణి, జిల్లా కమిటీ సభ్యులు తామ ముత్యాలమ్మ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.సాయిబాబా, మడకం దుర్గారావు, ఉయికే చంద్రం, ఉడతా మంగమ్మ, మండల నాయకులు పోలోజు నాగేశ్వరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎ.ఫ్రాన్సిస్, జి.వెంకట్రావు, కె.భాస్కర్ పాల్గొన్నారు.

చింతలపూడి: బిజెపి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలలో ఒక్కటి కూడా అమలు చేయలేదని, సిపిఎం మండల కన్వీనర్ ఆర్‌వి.సత్యనారాయణ, సిపిఐ జిల్లా సమితి సభ్యులు పుల్లూరి సోమశేఖర్ అన్నారు. ఈనెల 14వ తేదీన ప్రారంభమైన సిపిఎం, సిపిఐ రాజకీయ ప్రచార భేరి యాత్ర శనివారం రేచర్లలో ప్రారంభమై ఎర్రగుంటపల్లి, అల్లిపల్లి, సీతానగరం, మేడిశెట్టివారిపాలెం, చింతంపల్లి, ఎండపల్లి, రాఘవాపురం, గణిజర్ల, కాంతంపాలెం మీదుగా చింతలపూడికి చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏటా నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానన్న మోడీ ఇప్పటి వరకూ ఎన్ని లక్షల ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. రైతాంగానికి స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలుపరుస్తానని చెప్పి నాలుగు నల్లచట్టాలని తీసుకువచ్చి రైతులను మోసం చేస్తే రైతాంగం తిరుగుబాటుతో వాటిని వెనక్కి తీసుకున్నారని తెలిపారు. బిజెపి ప్రజా వ్యతిరేకవిధానాలపై ప్రజలంతా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ యాత్రలో సిపిఎం సీనియర్ నాయకులు ఎస్.సూర్యకుమార్, వాసు, సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య, సహాయ కార్యదర్శి తొర్లపాటి బాబు, సిపిఐ మండల కమిటీ సభ్యులు దంతా కృష్ణ, ఎస్‌కె.మస్తాన్ నాయకత్వం వహించారు. ఈ ప్రచార భేరికి ఎర్రగుంటపల్లి గ్రామంలో సిపిఐ నాయకులు ఘన స్వాగతం పలికారు.

నూజివీడు రూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం, సిపిఐ చేపట్టిన రాజకీయ ప్రచార యాత్ర మండలంలో పలుగ్రామాల్లో సాగింది. ఈ సందర్భంగా వామపక్ష నేతలు మాట్లాడుతూ జగనన్న కాలనీ లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేంపాడు అగ్రహారం భూముల సాగుదారులకు హక్కులు కల్పించాలని, మీర్జాపురం వెంకన్న చెరువును మినీ రిజర్వాయర్‌గా నిర్మించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బిజెపికి పూర్తిదాసోహం అయిందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ నిలుపుదలకు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అధికార, ప్రధాన ప్రతిపక్ష ఎంపీలు పోరాటం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు పి.జమలయ్య, జి.రాజు, బత్తుల వెంకటేశ్వరరావు, నిమ్మగడ్డ నరసింహ, చాట్ల పుల్లారావు, బి.రాంబాబు పాల్గొన్నారు.

ముదినేపల్లి : సిపిఎం, సిపిఐ రాజకీయ ప్రచార భేరి యాత్ర మండలంలోని వణుదుర్రు, ప్రొద్దువాక, దేవపూడి, సింగరాయపాలెం, శ్రీహరిపురం, వడాలి, ముదినేపల్లి, దాకరం తదితర గ్రామాల మీదుగా సాగింది. ఈ సందర్భంగా ముదినేపల్లిలో సిపిఎం జిల్లా నాయకులు డిఎన్‌విడి.ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా రాష్ట్ర ప్రజలను దగా చేసిందన్నారు. ఈ యాత్రలో సిపిఎం, సిపిఐ నాయకులు ఎస్.మహంకాళిరావు, ఉల్లంకి నాంచారయ్య, చిన్నం మాధవ, ఎం.కనకరావు, ఎ.కుటుంబరావు, సిహెచ్.ప్రసాద్, జి.వినోద్, సిహెచ్.రమేష్, గంటా సోమయ్య, బి.సురేష్ పాల్గొన్నారు.

చింతలపూడి మండలంలో యాత్ర..

'ఎంఎల్ఎ ప్రతాప్‌పై విమర్శలు అర్థరహితం'

ప్రజాశక్తి - ముసునూరు

నూజివీడు ఎంఎల్ఎ మేకా వెంకట ప్రతాప్ అప్పారావుపై టిడిపి నేతలు చేస్తున్న విమర్శలు అర్థరహితమని వైసిపి నేతలు పేర్కొన్నారు. శనివారం మండలంలోని కొర్లగుంటలో పార్టీ మండల అధ్యక్షులు మూల్పూరి నాగవల్లేశ్వరరావు అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హిస్టరీ అకాడమీ డైరెక్టర్ స్వరూప రాణి మాట్లాడుతూ ప్రతాప్ అప్పారావుపై విమర్శలు మానుకోవాలని సూచించారు. టిడిపి హయాంలో జన్మభూమి కమిటీలను అడ్డంపెట్టుకుని మండల సమాఖ్య మహిళా సంఘ ప్రతినిధులకు కనీస విలువ లేకుండా చేశారన్నారు. టిడిపికి చెందిన వారికే అన్ని రకాల రుణాలు మంజూరు చేయించుకున్న చరిత్ర మర్చిపోలేదని, చౌకబారు విమర్శలు చేయొద్దని హితవు పలికారు. జెడ్‌పిటిసి సభ్యులు వరికూటి ప్రతాప్ మాట్లాడుతూ ప్రతాప్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో కుల, మత, వర్గ, వర్ణ, పార్టీ భేదం లేకుండా సమగ్రమైన అభివృద్ధి చేస్తున్నామని, దీనిలో ఏమైనా లోపాలను గుర్తిస్తే చెప్పాలని, వాటిని స్వీకరించి నూరు శాతం అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. అనవసరమైన రాద్ధాంతం, వ్యక్తిగత విమర్శలు చేయొద్దని హితవుపలికారు. మూల్పూరి మాట్లాడుతూ నూజివీడు ప్రాంత అభివృద్ధి పితామహుడు మేకా రంగయ్య అప్పారావుకు, ప్రస్తుత ఎంఎల్ఎ ప్రతాప్‌కు సంబంధం లేదని విమర్శలు చేయడం అర్థరహితమని, ఆ వంశీకుల చరిత్ర తెలుసుకుని మాట్లాడాలని వ్యాఖ్యానించారు.

నూజివీడు పట్టణ, నూజివీడు పరిసర ప్రాంతాల్లో నివేశన స్థలాలకు, కార్యాలయాలకు ఎస్టేట్స్ భూములు దానంగా ఇచ్చిన వారి వంశాల గురించి అవాకులు, చవాకులు పేలితే సహించేది లేదని, ఖచ్చితమైన సమాధానం చెబుతామని ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, సొసైటీ అధ్యక్షులు, పార్టీ గ్రామ అధ్యక్షులు, నేతలు పాల్గొన్నారు.

అవునయ్యా.. ఇదేం పాలన..!

ప్రచార భేరి యాత్రలకు జన స్పందన - కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై జనంలో పెల్లుబుకుతున్న అసంతృప్తి

'అవునయ్యా.. తొమ్మిదేళ్లలో అన్ని సరుకుల ధరలూ పెంచేశారు.. ఇక గ్యాస్, పెట్రోలు గురించి చెప్పుకోనవసరం లేదు. ఇదేం పాలనో.. ఇలాగైతే ఎలా బతికేది' అంటూ జనం పెదవి విరుస్తున్నారు. ఇదీ సిపిఎం, సిపిఐ చేపట్టిన ప్రచారభేరి యాత్రల వద్ద నేతల ప్రసంగాలు విన్నాక జనం నోటి నుంచి వస్తున్న మాటలు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలు, మోడీ నిరంకుశత్వ పాలనపై సిపిఎం, సిపిఐ ఆధ్వర్యాన ఈ నెల 14 నుంచి ప్రచార భేరి యాత్రలు పెద్దఎత్తున నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇటు ఏలూరు, అటు పశ్చిమగోదావరి జిల్లాల్లో పట్టణాలు, గ్రామాలు తేడాలేకుండా వాడవాడల్లో ఈ యాత్రలు సాగుతున్నాయి. యాత్రల్లో ప్రధానంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారంలోకొచ్చాక లేబర్ కోడ్‌లు, వ్యవసాయ నల్ల చట్టాలు తీసుకొచ్చిన విధానం, పెద్దనోట్ల రద్దు, గ్యాస్, పెట్రో ధరల పెంపుతోపాటు ప్రధానంగా మన రాష్ట్రానికి, జిల్లాకు చేసిన అన్యాయం, ప్రత్యేక హోదా అంశం పక్కన పెట్టడం, రైల్వేజోన్, రాజధాని అభివృద్ధి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం తదితర అంశాలను నేతలు ప్రస్తావిస్తున్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి రాష్ట్రంలో అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేన మోకరిల్లుతున్న వైనం.. పరస్పర ఆరోపణలు మినహా రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న బిజెపిని నిలదీయకపోగా వత్తాసు పలుకుతుండటంపై సిపిఎం, సిపిఐ నేతలు వివరిస్తున్న తీరు జనంలో చర్చనీయాంశమైంది. 'అవును నిజమే గ్యాస్, పెట్రోలు ధర చూస్తేనే మోడీ గవర్నమెంట్ ఏం చేసిందో తెలిసిపోతుంది' అని అక్కడికక్కడే వ్యాఖ్యానిస్తున్నారు. మన రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న బిజెపి వైఖరిపై అటు అధికార వైసిపి, ఇటు ప్రతిపక్ష టిడిపి, జనసేన నోరు మెదపకపోవడంపైనా జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదేం పాలనో.. ఇదేమి రాజకీయమో అంటూ పెదవివిరుస్తున్నారు. అధికారమే పరమావధిగా తమ స్వార్థం తప్ప ప్రజల బాగోగులు పట్టించుకునే పాలకులు కరువయ్యారనే చర్చ జనంలో సాగుతోంది. యాత్రలపై జన స్పందనకు నిదర్శనమే ఆయా బృందాల నేతలకు మండుటెండలో మజ్జిగ, తాగునీరు ఇచ్చి ఆదరించడం. మొత్తంగా పరిశీలిస్తే కేంద్ర ప్రభుత్వ విధానాల ఫలితంగా పడుతున్న పెనుభారాలకు వ్యతిరేకంగా జనం రోడ్డెక్కడానికి జీవన పోరాట ఇబ్బందులు అడ్డంకిగా ఉన్నాయని, అయితే కేంద్ర ప్రభుత్వ విధానాలపై జనంలో తీవ్ర అసంతృప్తి ఉందనేది ఈ యాత్రలకు లభించిన జన స్పందనను బట్టి అర్థం చేసుకోవచ్చు.

ఇక బోయ వాల్మీకులను ఎస్‌టిల్లో చేర్చాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ గిరిజనుల ఆందోళనలు ఉగ్రరూపం దాల్చుతున్నాయి. ఈ కాలంలో వేలేరుపాడు, బుట్టాయగూడెం మండలాల్లో గిరిజనులు ఎపి గిరిజన సంఘం ఆధ్వర్యాన ఆయా ప్రాంతాల్లో పర్యటనకు వెళ్లిన పోలవరం ఎంఎల్ఎ తెల్లం బాలరాజును అడ్డుకుని ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని లేఖ రాయాలని, లేనిపక్షంలో ఎంఎల్ఎ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వేలేరుపాడు మండలంలో తాను గిరిజనులకు అన్యాయం చేస్తూ ఊరుకోనని ప్రకటించిన బాలరాజు బుట్టాయగూడెం మండలంలో మాత్రం పోలీసు రక్షణతో గిరిజనులకు ఎలాంటి సమాధానం చెప్పకుండానే అక్కడి నుంచి వెళ్లిపోయారు.

తమ ఓట్లతో గెలిచి ఎంఎల్ఎ పదవి చేపట్టిన బాలరాజు తమ పక్షాన నిలబడటం మాని పోలీసు రక్షణతో కనీసం సమాధానం చెప్పకుండా వెళ్లిపోవడమేమిటని గిరిజనుల్లో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ఏదేమైనా గిరిజనుల పక్షాన ఉంటానంటూనే ఇలా ముఖం చాటేయడం ఏమిటో అర్థం కావడం లేదని గిరిజన సంఘాల నేతలు విమర్శిస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఇటు రాష్ట్ర ప్రభుత్వ తీర్మానం, అటు పోలవరం నిర్వాసితుల వెతలు అన్నీకలిసి రానున్న ఎన్నికల్లో అధికార పార్టీ వైసిపికి ప్రతికూల ఫలితాలు వచ్చే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

-వివిఎస్ఎస్‌వి.ప్రసాద్



ట్రస్ట్ క్లినిక్‌ను ప్రారంభిస్తున్న మేయర్ నూర్జహాన్ పెదబాబు

ట్రస్ట్ క్లినిక్ ప్రారంభం

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

పేదలను నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ట్రస్ట్ క్లినిక్‌ను ఏలూరు నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు శనివారం ప్రారంభించారు. స్థానిక తంగళ్లమూడి బీడీ కాలనీ రామాలయం సమీపంలో సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కె.ఆనందసుధాకర్ ప్రొప్రైటర్‌గా ట్రస్ట్ క్లినిక్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ డిఎస్.ప్రత్యూష, డాక్టర్ కె.అభిలాష్ ఆధ్వర్యంలో వైద్య సేవలు అందించడం ఎంతో గొప్ప విషయమన్నారు. తొలుత ట్రస్ట్ క్లినిక్ ప్రొప్రైటర్, డాక్టర్లు మేయర్ నూర్జహాన్ పెదబాబు దంపతులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ నేరుసు చిరంజీవి, 27 డివిజన్ కార్పొరేటర్ బత్తిన విజయ్‌కుమార్, బండారు కిరణ్‌కుమార్, ఆర్‌ఎంపి డాక్టర్ తిరుపతిరావు, కో-ఆప్షన్ సభ్యులు మున్నుల జాన్, గురునాధ్ పాల్గొన్నారు.

భీమడోలులో ముస్లిం సోదరుల ప్రార్ధనలు

ఘనంగా రంజాన్ వేడుకలు

ప్రజాశక్తి - భీమడోలు

ఉంగుటూరు నియోజకవర్గ వైసిపి మైనార్టీ సెల్ నాయకులు షేక్ హసేన ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. భీమడోలు మహ్మదీయ మసీదు అధ్యక్షుల హోదాలో శనివారం ఆయన రంజాన్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ నేపథ్యంలో ముస్లిములు భీమడోలు మసీదు నుంచి ర్యాలీగా బయలుదేరి పీర్ల చెరువు సమీపంలోని ఈద్గాకు చేరుకున్నారు. అక్కడ నిర్వహించిన కార్యక్రమంలో రంజాన్ దీక్షల ప్రాముఖ్యతను షేక్ హసేన వివరించారు. అనంతరం భీమడోలు ఇమామ్ దిల్షాద్ ఆధ్వర్యంలో ముస్లిములు ప్రత్యేక నమాజు చేశారు. ఆ పిమ్మట రాజకీయాలు, కులమతాలకు అతీతంగా పలువురు రంజాన్ వేడుకల్లో పాల్గొని ముస్లిము సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

చింతలపూడి : చింతలపూడి మసీదు వద్ద ఎంఎల్ఎ ఎలిజా ముస్లిం సోదరులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొప్పుల నాగు, గ్రంథాలయ ఛైర్మన్ మిర్యాల దిలీప్, సిటి మెడికల్ దుర్గారావు పాల్గొన్నారు.

పోలవరం : మండలంలో పలుచోట్ల మసీదుల్లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. పోలవరం మండల కేంద్రంలో స్థానిక ఆలయ సున్నత్ జమాతే మసీదులో, స్థానిక భాను థియేటర్ సమీపంలో ఉన్న ఈద్గా స్థలంలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈద్గా ప్రాంతంలో పాయసాలు, శీతల పానీయాలు పంపిణీ చేశారు. పేదలకు దానధర్మాల కార్యక్రమాలు నిర్వహించారు. ప్రార్ధనల అనంతరం ఈద్ ముబారక్ అంటూ పండుగ శుభాకాంక్షలు చెప్పి ఒకరికొకరు ఆత్మీయ ఆలింగనాలు చేసుకున్నారు. మండలంలో గూటాల, పట్టిసీమ, ఎల్లండిపేట గ్రామాల్లో మసీదుల వద్ద కూడా ముస్లిం సోదరులు రంజాన్ ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అహలే సున్నత్ జమాతే మసీదు కమిటీ అధ్యక్షులు ఎండి యాసిన్ షరీఫ్, ఉపాధ్యక్షులు ఎస్‌కె.అహమ్మద్ భాష, కార్యదర్శి ఎస్‌కె.అహ్మద్ అలీ (సంధాని), కోశాధికారి ఎస్‌కె సలీం పాల్గొన్నారు.

టి.నరసాపురం : మండలంలో పలు మసీదుల్లో ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రధానంగా మండలంలోని టి.నరసాపురం, ఎపి.గుంట, మక్కినవారిగూడెం, అప్పలరాజుగూడెం, తెడ్లం, బొర్రంపాలెం, మసీదులు, దర్గాల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. బొర్రంపాలెం దర్గా వద్ద టిడిపి రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

కైకలూరు: అల్లా దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని ముస్లిం మత పెద్దలు వేడుకున్నారు. శనివారం రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్గాలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఎంఎల్ఎ దూలం నాగేశ్వరరావు, శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణలు ముస్లింలతో కలిసి ప్రార్ధనల్లో పాల్గొని వారికి శుభాకాంక్షలు చెప్పారు.

కలిదిండి : రంజాన్ పండుగను పురస్కరించుకుని స్థానిక బస్టాండ్ సమీపంలోని ఈద్గా వద్ద ముస్లిము సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. కోట కలిదిండిలోని పెద్ద మసీదు, చిన్న మసీదు, మిలటరీ పేట మసీదు సమీపంలోని ముస్లిం సోదరులు పెద్దఎత్తున నమాజులో పాల్గొన్నారు. ముస్లిము పెద్దలు పండుగ ప్రత్యేకతను వివరించారు. కైకలూరు ఎంఎల్ఎ దూలం నాగేశ్వరరావు, ఎంఎల్‌సి జయమంగళ వెంకటరమణ, స్థానిక నాయకులు రంజాన్ వేడుకల్లో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.

జంగారెడ్డిగూడెం: రంజాన్‌ను పట్టణంలోని ముస్లిములు ఘనంగా నిర్వహించారు. పట్టణ ప్రముఖులు స్థానిక మసీద్ సెంటర్ వద్ద ముస్లిము సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బైనేరు కాలువ సమీపంలో ఉన్న ఈద్గా వద్ద వేల సంఖ్యలో ముస్లిములు చేరుకుని రంజాన్ పవిత్ర నమాజు చేశారు. ఇస్లాం మత గురువు ఎస్‌కె.మహ్మద్ హైదర్ ఆలీ రిజ్వి సమక్షంలో బిలాల్ మసీద్ కమిటీ అధ్యక్షులు జిలాని ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారి మదని, పట్టణ ప్రముఖులు, బిలాల్ మసీద్ కమిటీ మాజీ అధ్యక్షులు అక్బర్, ముస్లిము పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెంలో..

ఈద్గా వద్ద వివాదం

బైనేరు కాలువ సమీపంలో రంజాన్ ప్రార్థన నిర్వహించే ఈద్గా వద్ద వివాదం నెలకొంది. బిలాల్ మసీద్ కమిటీ ప్రస్తుత సభ్యులకు మాజీ సంఘ సభ్యులకు మధ్య గొడవ జరిగింది. ఒకరినొకరు దుర్భాషలాడుతూ తోపులాట వరకు దారితీసింది. అయితే ముందస్తు సమాచారం ఉండటంతో జంగారెడ్డిగూడెం సిఐ బాల సురేష్‌బాబు, ఎస్ఐ సాగర్‌బాబు, కొయ్యలగూడెం ఎస్ఐ విష్ణువర్ధన్, పోలీస్ సిబ్బందితో వివాదం చెలరేగకుండా నివారించారు.

ముదినేపల్లి : ముస్లిము సోదరులు రంజాన్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని గురజ, సంకర్షణపురం, పెయ్యేరు, ముదినేపల్లి గ్రామాల్లో ఉన్న మసీదుల్లో ముస్లిములు పెద్దసంఖ్యలో చేరి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఆనంతరం ఒకరినొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండలంలోని మసీదులన్నీ ముస్లిము సోదరులతో కిటకిటలాడాయి.

నేరాలు - ఘోరాలు

బెట్టింగులకు పాల్పడుతున్న 9 మంది అరెస్టు

ప్రజాశక్తి - చింతలపూడి

ఐపిఎల్ బెట్టింగులకు పాల్పడుతున్న తొమ్మిది మందిని చింతలపూడి పోలీసులు అరెస్టు చేశారు. చింతలపూడి ఎస్ఐ హరికృష్ణ తెలిపిన వివరాల ప్రకారం... ఐపిఎల్ బెట్టింగులకు పాల్పడుతున్నారన్న సమాచారం మేరకు ఎస్ఐ తన సిబ్బందితో మండలంలోని ప్రగడవరం పంచాయతీలోని శంకుచక్రపురం గ్రామంలో శనివారం దాడి చేశారు. ఈ దాడిలో బుకి బెట్టింగులు కట్టి మ్యాచ్ చూస్తున్న సందీప్‌ను, అతనితో పాటు మరో ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి ఒక సెల్‌ఫోన్, రూ.14,300 నగదు స్వాధీనం చేసుకుని తొమ్మిది మందిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ప్రజాశక్తి ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

అనధికార లే అవుట్‌లు.. అవకతవకలు..!

నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు

నిర్మాణాలకు అనుమతులు లేవని తేల్చి చెప్పిన అధికారులు

కొనుగోలుదారుల గగ్గోలు

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

దినదినాభివృద్ధి చెందుతున్న జంగారెడ్డిగూడెం పట్టణంలో అడ్డగోలుగా పుట్టుకొస్తున్న లే అవుట్లలో స్థలాలు కొన్నవారు గగ్గోలు పెడుతున్నారు. ఇటీవల స్థానిక అశ్వారావుపేట రోడ్డులోని లే అవుట్‌లో వెల్లడైన భూ భాగోతంలో గత పదిహేనేళ్ల నాటి అవకతవకలు బయట పడుతున్నాయి. అనధికార లేఅవుట్‌లో స్థలాలు కొన్నవారు ఇళ్లు కట్టుకోవడానికి మున్సిపల్ అనుమతులు లభించక అవస్థలు పడటం పట్టణంలో పలువురిని ఆందోళనకు గురి చేస్తుంది. అనధికార లే అవుట్‌లో రోడ్డు, ఖాళీస్థలాన్ని కూడా దొడ్డిదారిలో అమ్మేసుకున్న దళారీల బాగోతం, అధికారుల అవకతవకలు నేటి మున్సిపల్ అధికారులు దృష్టి సారించడంతో వెలుగులోకి వస్తున్నాయి.

అప్పట్లో జంగారెడ్డిగూడెం పట్టణం మేజర్ పంచాయతీగా ఉండేది. 2006 సంవత్సర సమయంలో అశ్వారావుపేట రోడ్డు ఆర్‌ఎస్ నెంబర్ 359లో సుమారు 120 ప్లాట్లతో అనధికారికంగా లేఅవుట్ వెలసింది. వాటిలో సుమారు 80 స్థలాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అమ్మకం జరిగిపోయినట్లు సమాచారం. అనంతరం 2007లో మిగతా స్థలాల అమ్మకానికి ఇబ్బందులు ఎదురవుతాయని గ్రహించిన యజమానులు ఆ స్థలాలను రెండు లే అవుట్‌లుగా కొత్తగా రూపొందించారు. దొడ్డిదారిలో ప్రభుత్వ అనుమతులను సృష్టించినట్లు బాధితులు చర్చించుకుంటున్నారు. ఇటీవల కొందరు స్థల యజమానులు అపరాధ రుసుం చెల్లించైనా నిర్మాణాలు చేపట్టడానికి సిద్ధమయ్యారు. ఈ క్రమంలో మున్సిపల్ అధికారులను సంప్రదించి ఖంగు తిన్నారు. రెండోసారి కొత్తగా రూపొందించిన లేఅవుట్‌లో గ్రామ పంచాయతీకి గిఫ్ట్‌గా రాసిచ్చిన రోడ్లు, ప్రజా అవసరాల కోసం కేటాయించిన ఖాళీ స్థలాన్ని ఆ యజమాని తిరిగి వెనక్కి తీసుకున్నారని వెల్లడైంది. అప్పట్లో గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన రమేష్, అప్పటి పాలకవర్గం ఉదాసీన వైఖరికి నిదర్శనంగా నిలిచిందని బాధితులు వాపోతున్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో నిర్మించిన ఓ ప్రయివేటు హాలుకు 40 అడుగుల రోడ్డును కేటాయిస్తున్నట్లు ప్లాన్‌లో చూపారు. కాని వాస్తవానికి 30 అడుగుల రోడ్డు మాత్రమే ఉందని మున్సిపల్ అధికారులు గుర్తించారు. మిగతా పది అడుగుల రోడ్డు ఎక్కడుందో తెలియక తికమక పడుతున్నారు. ఇన్ని అవకతవకల మధ్య మోసపోయి స్థలాలు కొనుగోలు చేసిన వారు దిక్కుతోచని స్థితిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ పరిసరాల్లో ఇంటి స్థలం గజం ధర 15 వరకు ఉన్నట్లు సమాచారం. గత 15 ఏళ్ల క్రితం స్థలాలు కొన్నవారు ఆ స్థలాన్ని అమ్ముకోవడానికి, నిర్మాణం చేపట్టడానికి అవకాశం లేక గగ్గోలు పెడుతున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. అప్పట్లో గ్రామ పంచాయతీ అధికారులు, పాలకవర్గం చేసిన అవకతవకల వల్ల పలువురు మోసపోయారని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఇక్కడ స్థలం కొనుగోలు చేసిన ఓ బ్యాంకు ఉద్యోగి తాను ఇల్లు కట్టుకోవడానికి బ్యాంకు ద్వారా రుణం పొందినప్పటికీ ప్రభుత్వ అనుమతులు లభించక అవస్థలు పడుతూ జిల్లా స్థాయి అధికారుల చుట్టూ తిరుగుతున్నట్లు తెలుస్తోంది. దీనిపై మున్సిపల్ పట్టణ ప్రణాళిక అధికారి జగదీశ్వరరావును వివరణ కోరగా 359 సర్వే నెంబరులో అనధికార లే అవుట్ గుర్తించామని తెలిపారు. అక్కడ స్థలాల్లో నిర్మాణాలకు అనుమతి ఇచ్చే అవకాశం లేదని తెలిపారు. అక్కడ గుర్తించిన అవకతవకలను ఉన్నతాధికారులకు తెలియచేయడానికి నివేదిక సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రజలు అనధికార లేఅవుట్‌లలో స్థలాలు కొనుగోలు చేసి ఇబ్బందులకు గురికావద్దని తెలిపారు.

మానవత సంస్థ సేవలు అభినందనీయం



మానవత డైరెక్టరీని ఆవిష్కరిస్తున్న సిఐ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - భీమడోలు

స్వచ్ఛంద సంస్థ మానవత చేపడుతున్న సేవ, సామాజిక కార్యక్రమాలు అభినందనీయమని భీమడోలు సిఐ వెంకటేశ్వరరావు అన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల స్థాయిలో మానవత ఆధ్వర్యంలో ప్రచురించిన ప్రత్యేక డైరెక్టరీని ఆయన భీమడోలులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవత సంస్థ సేవలను ఉమ్మడి రాష్ట్రాల వ్యాప్తంగా విస్తరించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ మేరకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మానవత సంస్థ జిల్లా అధ్యక్షులు రామిశెట్టి గంగాధరరావు మాట్లాడుతూ సేవలను మరింత విస్తరించేందుకు సంస్థ తగు చర్యలు తీసుకొంటుందని వివరించారు. మానవత జిల్లా, మండల కమిటీ చేపడుతున్న సేవ, సామాజిక కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఐదు మండలాలను ఒక క్లస్టర్‌గా గుర్తించి జిల్లా సమన్వయకర్తల హోదాలో ఇద్దరు వంతున సమవయకర్తలను నియమించనున్నామని తెలిపారు. వీరు మానవత సంస్థ ద్వారా అమలు వివిధ కార్యక్రమాలు ఆశించిన రీతిలో నిర్వహించేందుకు జిల్లా, మండల కమిటీల మధ్య సంధాన కర్తలుగా వ్యవహరిస్తారని తెలిపారు. మానవత సంస్థ మరింత విస్తరించే క్రమంలో బాధ్యులు మండలానికి 500 మందికి తక్కువ సభ్యులు చేరే విధంగా ప్రోత్సహించాలని కోరారు. ప్రస్తుతం విడుదల చేస్తున్న మానవత డైరెక్టరీలో మండలాల వారీగా జిల్లాస్థాయి సభ్యులు, ఇతర వివరాలతో ఉంటాయన్నారు. రాష్ట్ర స్థాయి సమాచారం కూడా అందుబాటులో ఉంచామన్నారు. బహుళ ప్రయోజనకారిగా తయారైన డైరెక్టరీ సహాయంతో దూర ప్రాంతాల్లో ఏదైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నవారు, స్థానికంగా సంస్థ సేవలు అవసరమైన వారు దీనిలోని సమాచారం ఆధారంగా స్థానిక మానవత శాఖల నుంచి అవసరమైన సహాయ, సహకారాలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవత సంస్థ జిల్లా నాయకులు అప్పక రాంబాబు, టివి.ఉమామహేశ్వరరావు, గుళ్ల నూకరాజు, సంస్థ జిల్లాస్థాయి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో సమస్యలు పరిష్కరించాలి : టిడిపి

ప్రజాశక్తి - ఉంగుటూరు

ధాన్యం సేకరణలో ఎదురవుతున్న సమస్యలపై టిడిపి నాయకులు శనివారం ఆందోళనకు దిగారు. ఉంగుటూరు తహశీల్దారు కార్యాలయ ప్రాంగణంలో రైతులకు మద్దతుగా ఆందోళన చేపట్టారు. రైతులు పండించిన ధాన్యాన్ని షరతుల్లేకుండా కొనాలని, సంచులు, ట్రాన్స్‌పోర్టు సమస్యలను అధికమించేలా చర్యలు తీసుకోవాలంటూ రైతులు నినాదాలు చేశారు. టిడిపి ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు, మాజీ ఎంఎల్ఎ గన్ని వీరాంజనేయులు రైతుల ఆందోళనకు మద్దతు తెలిపి మాట్లాడారు. అనంతరం ధాన్యం సేకరణలో ప్రభుత్వం తీసుకున్న చర్యలను తహశీల్దారు ఎవి.రమణరావు రైతులకు, నాయకులకు వివరించారు. ముందుగా జాతీయ రహదారిపై ఆందోళన చేసేందుకు రైతులు సిద్ధమయ్యారన్న సమాచారాన్ని అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకోవడంతో ఆందోళనను తహశీల్దారు కార్యాలయ ఆవరణకు మార్చారు.

నేడు క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్

ప్రజాశక్తి - ఉంగుటూరు

శ్రీలక్ష్మీనారాయణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉంగుటూరు నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపునకు చేరింది. తొమ్మిదో రోజు శనివారం మొత్తం మూడు మ్యాచ్‌లు జరిగాయి. మొదటి క్వాలిఫై మ్యాచ్‌లో కైకరం- గణపవరం జట్లు మధ్య జరిగిన మ్యాచ్‌లో కైకరం జట్టు విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా తేజ నిలిచాడు. ఉంగుటూరు - భీమడోలు మధ్య జరిగిన మొదటి సెమీ ఫైనల్ మ్యాచ్‌లో భీమడోలు జట్టు విజయం సాధించి ఫైనల్ కు చేరింది. రెండో సెమీఫైనల్లో కైకరం-పూళ్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో పూళ్ల జట్టు విజయం సాధించారు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ రవీంద్రనాథ్‌కు దక్కింది.

నేడు ఫైనల్

ఈనెల 23వ తేదీ ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు ఫైనల్ మ్యాచ్ జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

ఘనంగా న్యూడెమోక్రసీ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆ పార్టీ 54వ ఆవిర్భావ దినోత్సవం శనివారం అంకన్నగూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కులి సంఘం జిల్లా అధ్యక్షులు వెట్టి సుబ్బన్న పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ న్యూ డెమోక్రసీ పార్టీ పేదల పక్షాన, ఆదివాసీ గిరిజనుల పక్షాన గత 54 సంవత్సరాలుగా పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. పోడు భూములు కొట్టించి ఆదివాసీ గిరిజనులకు ఇచ్చి వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని రైతుల పక్షాన ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఏజెన్సీలో ఉన్న కెఆర్.పురం ఐటిడిఎకు రెగ్యులర్ ఐఎఎస్ అధికారిని ప్రాజెక్ట్ ఆఫీసర్ పిఒ వెంటనే నియమించాలన్నారు. ఏజెన్సీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2022 చట్టాన్ని రద్దు చేయాలన్నారు. పెంచిన నిత్యావసర వస్తువుల, వంటగ్యాసు, డీజిల్, పెట్రోల్ ధరలను తక్షణమే తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో తగరం సత్తిబాబు, నాగన్న, బొల్లి శ్రీరాములు, కొవ్వాసు రాములు పాల్గొన్నారు.

చినపాలపర్రులో గడపగడపకూ మన ప్రభుత్వం

ప్రజాశక్తి - ముదినేపల్లి

చినపాలపర్రులో శనివారం గడప గడపకూ మనప్రభుత్వం కార్యక్రమం ఎంఎల్ఎ దూలం నాగేశ్వరరావు అధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం ఎంఎల్ఎ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో జగన్‌ను మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ, జెడ్‌పిటిసి సభ్యులు ఈడే వెంకటేశ్వరమ్మ, గంటా సంధ్య, వైస్‌ఎంపిపిలు సిహెచ్.సునీత, రాచూరి రాధా, పార్టీ మండల అధ్యక్షులు మోట్రు ఏసుబాబు, పార్టీ శ్రేణులు నిమ్మగడ్డ భిక్షాలు, బూతపూడి వెంకటరమణ టి.రాజేష్, జి.వరప్రసాద్, ఈడే చిన్నా, బొర్రా శేషు, సాయికుమార్, సతీష్ , శీలం రామకృష్ణ, గంటా కోటేశ్వరరావు పాల్గొన్నారు.

స్నేహితునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ముసునూరు

అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వ్యక్తికి అతని స్నేహితులు ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు. మండల కేంద్రమైన ముసునూరుకు చెందిన గిరి నాగరాజు అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. విషయం తెలుసుకున్న అతనితో పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2022-23లో పదో తరగతి చదువుకున్న మానికల గంగాధరరావు ఈ విషయాన్ని వారితో పాటు చదువుకున్న స్నేహితులందరికి తెలిపాడు. వారందరూ కలిసి రూ.54500 సమీకరించారు. వాటిలో రూ.40 వేలు గిరి నాగరాజు కుమార్తె పేరుతో బ్యాంకులో డిపాజిట్ చేశారు. రూ.ఐదు వేలతో సరుకులు అందించారు. మిగతా రూ.9500 వైద్య ఖర్చుల నిమిత్తం గిరి నాగరాజుకు అందించి స్నేహితులందరూ అతనికి అండగా నిలిచారు.



గిరి నాగరాజుకు సాయం అందిస్తున్న స్నేహితులు

ప్రజాసంఘాల ఆధ్వర్యాన చలివేంద్రం

ప్రజాశక్తి - టి.నరసాపురం

స్థానిక హైస్కూల్ సెంటర్‌లో మూడురోడ్ల కూడలి ఆర్‌అండ్‌బి రోడ్డులో శనివారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చలివేంద్రం సిపిఎం నాయకులు ఏర్పాటు చేశారు. అయితే శుక్రవారం ఏర్పాటు చేసిన చలివేంద్రం పంచాయతీ సిబ్బంది ధ్వంసం చేయడంతో ఆందోళన చేసిన నాయకులు అదేస్థానంలో మళ్లీ చలివేంద్రం ప్రారంభించారు. వేసవిలో ప్రయాణికులు, పాదచారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. బొరగం ఫౌండేషన్ సహకారంతో వేసవి నెలంతా ఈ చలివేంద్రం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తుమ్మల సత్యనారాయణ, అనుమోలు మురళీ, మడకం సుధారాణి ఉన్నారు.

విద్యావికాస్‌లో పోటీ పరీక్షలకు ఉత్తమ శిక్షణ

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

స్థానిక విద్యావికాస్‌లో ఐఐటి, జెఇఇ, నీట్ వంటి పోటీ పరీక్షలకు కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా అత్యుత్తమ శిక్షణ అందిస్తున్నామని ఆ విద్యాసంస్థల డైరెక్టర్ పి.సతీష్ చంద్, కరస్పాండెంట్ వి.శ్రీనివాసరావు తెలిపారు. శనివారం విద్యావికాస్ విద్యా సంస్థల ప్రాంగణంలో పదో తరగతి పరీక్షలు పూర్తయిన సందర్భంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఐఐటి, జెఇఇ, నీట్ పరీక్షల శిక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.సతీష్, వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ మెరుగైన విద్యను అందించడంలో విద్యా వికాస్ సంస్థలు ప్రత్యేకతను చాటుకున్నాయని తెలిపారు. మెట్టప్రాంతం నుండి పోటీ పరీక్షలకు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా విద్యావికాస్ మెరుగైన శిక్షణను అందిస్తుందని తెలిపారు. విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు అధిక విద్యా ప్రమాణాలు పాటిస్తున్న విద్యా వికాస్ విద్యాసంస్థలపై తల్లిదండ్రులు ఎంతో నమ్మకం పెట్టుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించడంతోపాటు వేర్వేరుగా హాస్టల్ వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యా వికాస్ పాఠశాల ప్రిన్సిపల్ ప్రసన్న లక్ష్మి, డైరెక్టర్ లక్ష్మీప్రసన్న, సీనియర్ అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

దాతల సహకారంతో అన్నదానం

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

స్థానిక గోకులతిరుమల పారిజాతగిరిలో దాతల సహకారంతో అన్నదానం చేశారు. శనివారం శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయానికి వందల సంఖ్యలో గిరిజన గ్రామాల నుండి యాత్రికులు కాలినడకన తరలి వచ్చారని ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు తెలిపారు. ఈ నేపథ్యంలో యాత్రికులకు మజ్జిగ పంపిణీ చేశామన్నారు. దాతలు హనుమంతరావు, సుధాకర్, అయ్యప్ప, అన్నపూర్ణ, నాగేశ్వరరావు సహకారంతో యాత్రికులకు అన్నదానం చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు కె.బాలకృష్ణారెడ్డి, రెడ్డిరంగప్రసాద్, వాసవి సాయినగేష్ పాల్గొన్నారు.

సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం కాదు : కలెక్టర్

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

ప్రతీ సమస్యకు ఆత్మహత్య పరిష్కారం కాదని, సమస్యల పరిష్కారంపై వారికి సరైన అవగాహన కల్పిస్తే ఆత్మహత్యలకు తావుండదని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ స్పష్టం చేశారు. స్థానిక కలెక్టరేట్ గౌతమి సమావేశ మందిరంలో ఆత్మహత్యలు నిరోధించడంపై వైద్య, ఆరోగ్య శాఖ, క్రైం రిపోర్టింగ్ చేసే మీడియా ప్రతినిధులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆత్మహత్యలు నిరోధించడంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు, ప్రభుత్వంతో పాటు మీడియా కూడా కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రతీ ఆత్మహత్య వారి చుట్టూ ఉన్నవారిపై తీవ్ర ప్రభావం చూపిస్తుందన్నారు. బలవన్మరణాలు తగ్గేలా ప్రజల్లో అవగాహన పెంపొందించడం, ప్రత్యామ్నాయ చర్యలను ప్రోత్సహించడం ద్వారా ఆత్మహత్యల సంఘటనలను తగ్గించవచ్చన్నారు.

CHANGE OF NAME

I, POTABATTULA VENKATESWARAMMA, W/o Potabattula Srinu, D.No. 3-77, Rajugari Oddu, Kummarapurugu Palem Post, Mogalturu Mandal, W.G.Dt. A.P. I have changed my name from POTHABATHULA VENKATESWARAMMA (Old Name) to POTABATTULA VENKATESWARAMMA(new name). Hence after all my documents and correspondence will be countinue with my name POTABATTULA VENKATESWARAMMA.

In The Court Of The Hon'ble Principal District Judge :: Eluru
T.R.O.P.No. 41/2022
Between:
Sri Injavarapu Nagendra Kumar and Others ***...Petitioners***
AND
Sri Joniboina Krishna Rao and another ***...Respondents***
పై నెంబరు పిటీషనులో ఆర్1 అయిన R-1: Sri Joinaboina Krishna Rao, S/o. Muthayya, R/o. D.No. 22-10-66, Near MRO Office, Tatavarthivari Street, Bhimavaram, W.G.Dist., అను వారికి నోటీసులు అమలు కొరకు **ది.27-04-2023 వాయిదా అయి ఉన్నది. సదరు వాయిదా రోజు ఉదయం గం|| 10:00 ని||లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని వచ్చి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను.** లేని ఎడల వారి పరోక్షమందు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
E.SRINIVASA BABU
Advocate, Eluru.

In The Court Of The Ist Additional Junior Civil Judge :: Tanuku
O.S.No. 182/2020
Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ***...Plaintiff***
VS
Devarapalli RamaKrishna another ***...Defendant***
వాది తరుపున చేసిన ప్రకటన
ప్రతివాదులు:
1) దేవరపల్లి రామకృష్ణ, తండ్రి: దాశారావు, హిందువు, పురుషుడు, 53 సం||లు, యడ్ల బజార్, పాలకొల్లు.
2) వేముల అశ్వని కుమార్, తండ్రి: భాస్కరరావు, హిందువు, పురుషుడు, 50 సం||లు, డో.నెం. 22-5-8, పాలకొల్లు.
పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది.25-04-2023వ తేదీన ఉదయం గం|| 10:30 ని||లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను** అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.
T.RAMADEVI
Advocate, Tanuku.

గొల్లగూడెంలో డ్రోన్ సర్వే ప్రారంభం

ప్రజాశక్తి - ఉంగుటూరు

అగ్రి ఇన్‌ఫ్రా ఎనర్జీ వారి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం గొల్లగూడెం-నల్లమాడు దారిలో సూర్య స్కూల్ ఆవరణలో డ్రోన్ సర్వే నిర్వహించారు. అక్కుపల్లి గోకవరం గ్రామానికి చెందిన భూమి, సరిహద్దులను రికార్డు చేసినట్లు మండల సర్వేయర్ శ్రీనివాస్ వెల్లడించారు. వారం రోజుల లోపే మండలంలో అన్ని రెవెన్యూ గ్రామాల్లో డ్రోన్ సర్వే పూర్తి చేయనున్నామన్నారు. విఆర్‌ఒలు సర్పంచి, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాలకు సుబ్బారావు విరాళం

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

హీల్ స్కూల్ విద్యార్థులకు అత్యవసరమైన సమయంలో కృత్రిమ ఆక్సిజన్ అందించడం కోసం రూ.80 వేలు విలువైన కృత్రిమ ఆక్సిజన్ కాన్సన్ట్రేడర్‌ను అందించడం ఎంతో అభినందనీయమని హీల్ స్కూల్ కార్యదర్శి తాతినేని లక్ష్మి అన్నారు. విజయవాడకు చెందిన తుమ్మల సుబ్బారావు హీల్ స్కూల్ విద్యార్థుల ఉపయోగార్థం అమెరికా నుంచి రప్పించిన రూ.80 వేల విలువైన ఆక్సిజన్ కాన్సన్ట్రేడర్‌ను విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఆగిరిపల్లి శ్రీ భాగ్యలక్ష్మి ఇండేన్ గ్యాస్ మేనేజింగ్ పార్టనర్ పాలడుగు వెంకట శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

ఆచంట ప్రసన్న లక్ష్మి, భర్త: రమేష్ అను నేను క్రిష్టాపురం నుండి తాడేపల్లిగూడెం ఆటోలో వస్తుండగా నాకు సంబంధించిన సర్వే నెం. 519/1 గల య.1-70 సెంట్లు పొలం డాక్యుమెంటు మార్గ మధ్యలో పోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.
మతుకుమిల్లి రామారావు
కృష్ణాపురం, కడియద్ (పోస్ట్)
తాడేపల్లిగూడెం మండలం, ప||గో||జిల్లా.
సెల్: 99634 14252

In The Court Of The Principal Junior Civil Judge :: Tanuku
O.S.No. 282/2020
Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ***...Plaintiff***
VS
Pajjuri Koteswara Rao another ***...Defendant***
వాది తరుపున చేసిన ప్రకటన
ప్రతివాదులు:
1) పజ్జూరి కోటేశ్వరరావు, తండ్రి: పెదముసలయ్య, హిందువు, పురుషుడు, 52 సం||లు, డో.నెం. 18-4, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
2) పజ్జూరి వీరమణి, భర్త: శ్రీనివాసరావు, హిందువు, స్త్రీ, 43 సం||లు, డో.నెం. 25-4-12, పాలకొల్లు.
పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది.24-04-2023వ తేదీన ఉదయం గం|| 10:30 ని||లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను** అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.
N.RAVI SHANKAR
Advocate, Tanuku.

In The Court Of The Principal Junior Civil Judge :: Tanuku
O.S.No. 369/2020
Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ***...Plaintiff***
VS
Arepalli Nageswararao another ***...Defendant***
వాది తరుపున చేసిన ప్రకటన
ప్రతివాదులు:
1) ఆరేపల్లి నాగేశ్వరరావు, తండ్రి: నారాయణమూర్తి, హిందువు, పురుషుడు, కంతేరు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం.
2) వేముల సూర్యవంశీధర్, తండ్రి: చంద్రశేఖర్, హిందువు, పురుషుడు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది.24-04-2023వ తేదీన ఉదయం గం|| 10:30 ని||లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను** అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.
D.S.V.KRISHNAJI
Advocate, Tanuku.

మహారాశ్రీ 15వ అదనపు జిల్లా జడ్జి కోర్టు :: కృష్ణా, నూజివీడు
ఐ.ఏ.నెం. 4/2023
ఇన్ ఓ.యస్.నెం. 59/2017
బిట్వీన్:
భూరిశెట్టి నాగ వెంకట చంద్ర రాజేంద్ర ...పిటీషనరు
మరియు
సుంకర వెంకట శ్రీనివాస్ మరియొకరు ...రెస్పాండెంట్లు
టు: రెస్పాండెంట్లు:
1) సుంకర వెంకట శ్రీనివాస్, తండ్రి: రామచంద్రరావు.
2) సుంకర రాగిణి, భర్త: వెంకట శ్రీనివాస్.
నివాసం: డో.నెం. 17-24-ఏ, రాణిగారి సత్రం, కొత్తపేట, నూజివీడు పట్టణం, కృష్ణా జిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లా.
పై నెంబరు పిటీషను నందు 1వ, 2వ రెస్పాండెంట్లు అయిన మీరు పైన పేర్కొనిన శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అగుటకు గానూ వాయిదా **ది.03-05-2023వ తేదీన ఉన్నది. సదరు తేదీన ఉదయం గం|| 10:30 ని||లకు మీరు స్వయంగా గాని, మీ న్యాయవాది గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ ఆక్షేపణలను తెలుపుకొనగలరు.** లేనిచో మీ పరోక్షమునందు తీర్మానించుదురు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
మన్నం రమేష్
వాది తరపు న్యాయవాది
నూజివీడు, నూజివీడు.
20-04-2023. సెల్: 94402 57336